

ఆంధ్రజ్యోతి HANUMAKONDA CITY
ఆదివారం 10 సెప్టెంబరు 2023
హనుమకొండ సిటీ
• హనుమకొండ • కాజీపేట • హసన్‌పర్తి • ఐనవోలు • ధర్మసాగర్ • వేలేరు
6

# కాళోజీ జయంతి వేడుకలు

ధర్మసాగర్, సెప్టెంబరు 9 : పెద్దపెండ్యాల ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు  శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కో వైస్ ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ కవులు, రచయితల సంబంధించిన వేషధారణ విద్యార్థుల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ  గురించి కాళోజీ నారాయణరావు  కవితలు, రచనల ద్వారా ఆయన అవగాహన కల్పించి ప్రజానికాన్ని చైతన్య పరిచారని కొనియాడారు.  కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ రాకెశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మంజుమోల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపాల్, కిరణ్మయి పాల్గొన్నారు. అలాగే ధర్మసాగర్ ప్రభుత్వ  జూనియర్ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ప్రిన్సిపాల్ హస్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.




వివిధ వేషధారణలో డీపీఎస్  విద్యార్థులు

వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 71 శనివారం | 09 సెప్టెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

# డీపీఎస్‌లో కాళోజి జయంతి ఉత్సవాలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పెద్ద పెండ్యాల్ లోని డీపీఎస్ వరంగల్ స్కూల్ లో కాళోజి నారాయణ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. 2014వ సంవత్సరం నుంచి కాళోజి జయంతిని (సెప్టెంబర్ 9) తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని పాఠశాల చైర్మన్ రవికిరణ్ రెడ్డి అన్నారు. తెలుగు భాష మాధుర్యాన్ని,తెలంగాణ భాష సౌందర్యాన్ని భాష పై తనకున్న అభిరుచిని విద్యార్థులతో పంచుకున్నారు. తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో, ప్రసిద్ధ తెలంగాణ కవుల, రచయితల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ రాకేశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ మంజుమోల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -06 ఆదివారం 9-9-2023 పేజీలు -4. వెల రూ.2/-

## డి.పి.ఎస్ లో కాళోజి జయంతి ఉత్సవాలు







పెద్ద పెండియాల్ (జనవాహిని న్యూస్ ప్రతినిధి అభిలాష్ చారీ) : పెద్ద పెండియాల్ లోని డి.పి.ఎస్ వరంగల్ పాఠ శాలలో కాళోజి నారాయణ జయం తి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. 2014 వ సంవత్సరం నుండి కాళన్న జయంతిని (సెప్టెంబర్ 9) తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటారు. "బడి పలుకుల భాష వద్దు. పలుకుబడుల భాష ముద్దు" , అని నినదించిన భాషోద్యమకారుడు కాళోజి. తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో, ప్రసిద్ధ తెలంగాణ కవుల, రచయితల, వేషధారణలు ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ శ్రీ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు భాష మాధుర్యాన్ని, తెలంగాణ భాష సౌందర్యాన్ని భాష పై తనకున్న అభిరుచిని విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ శ్రీ రాకేశ్ రెడ్డి , ప్రిన్సిపాల్ శ్రీమతి మంజుమోల్ శివశంకర్ , వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి కిరణ్మయి ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.